క్లుప్తంగా

వ్యాధులు ప్రబలకుండా చర్యలు



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో సుదర్శన్

కుంటాల: వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో సుదర్శన్ పేర్కొన్నారు. మండలంలోని లింబా(కె)లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను సోమవారం పరిశీలించారు. 15 రోజులకోసారి మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. గ్రామంలోని నర్సరీ, డంపింగ్ యార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీవో ఎంఏ రహీంఖాన్, పంచాయతీ కార్యదర్శి గంగాప్రసాద్ ఉన్నారు.

నర్సాపూర్(జి):చాక్‌పల్లిలో సోమవారం పారిశుద్ధ్య పనుల చేపట్టారు. గ్రామాన్ని పచ్చదనం, పరిశుభ్రత ఉండేలా కృషిచేయాలని కార్యదర్శి నరేశ్‌కుమార్ ప్రతిజ్ఞ చేయించారు.

సోన్: మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. న్యూవెల్మల్‌లో ఈ పనులను ప్రత్యేక అధికారి రాజమల్లు పరిశీలించారు. అనంతరం న్యూవెల్మల్ బొప్పారం పంచాయతీ కార్యాలయాల ఆవరణలో ఆవిర్భావ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యదర్శులు భూపాల్‌రెడ్డి, వెంకటేశ్, వీడీసీ చైర్మన్ జిలకర వేణు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హౌసింగ్ ఏఈగా శ్రీనివాస్

కుంటాల: మండల హౌసింగ్ ఏఈగా కత్రాజి శ్రీనివాస్ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన్ను ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో ఎంఏ రహీంఖాన్ అభినందించారు.

ఈద్గాలో ఏర్పాట్ల పరిశీలన



పరిశీలిస్తున్న నాయకులు

ఖానాపూర్: బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఈద్గాలో ఏర్పాట్లను మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, జామా మసీదు అధ్యక్షుడు జహీర్ అహ్మద్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా తదితరులు పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు, పిచ్చిమొక్కల తొలగింపు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల, పట్టణ అధ్యక్షులు సలీంఖాన్, షౌకత్‌పాషా, ఖానాపూర్ కోర్టు ఏజీపీ ఆసిఫ్ అలీ, జామా మసీదు ఉపాధ్యక్షులు ముషీర్, జియా, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

భైంసాటౌన్: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు డా ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. జిల్లా కార్యదర్శి చాకేటి లస్మన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంచందర్, పుండ్లిక్ రావు, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

డల్లాస్‌లో కేటీఆర్, జాన్సన్‌ను కలిసిన ఖానాపూర్ వాసి

ఖానాపూర్: అమెరికాలోని డల్లాస్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు హాజరైన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్‌లను ఖానాపూర్ వాసి డాక్టర్ హనుమంతరావు కలిశారు. ఖానాపూర్ మండలం బాదనకుర్తికి చెందిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బెజ్జంకి సురేందర్‌రావు కుమారుడు హనుమంత రావు అమెరికాలోని డల్లాస్‌లో స్థిరపడ్డారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆవిర్భావ వేడుకలకు పార్టీ కమిటీలో ప్రోగ్రాం అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా హనుమంతరావు ఉన్నారు.

మండలానికి చేరిన రెండో జత యూనిఫాం

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయానికి రెండవ జత యూనిఫాం చేరింది. గతంలో విద్యార్థుల ఒక జత యూనిఫాం కోసం క్లాత్ రాగా ఇటీవల కుట్టడం పూర్తయింది. 2248 మంది విద్యార్థుల రెండో జత యూనిఫాం కోసం క్లాత్ సోమవా రం ఎమ్మార్సీ కార్యాలయానికి చేరగా ఎంఈవో అశోక్‌వర్మ పరిశీలించారు. రెండో జత యూనిఫాం త్వరలో కుట్టించి విద్యార్థులకు అందిస్తామని ఎంఈవో తెలిపారు. సీఆర్పీలు సుధాకర్, మహేందర్ తదితరులు ఉన్నారు.



బీజేపీ కార్యాలయంలో..



ఆమ్‌ఆద్మీ పార్టీ కార్యాలయంలో..



శ్రీహరిరావు క్యాంపు కార్యాలయంలో..



జిల్లా గ్రంథాలయంలో..

ఆవిర్భావ సంబురం

జిల్లాలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సంబురం అంబరాన్నంటింది. ఊరువాడల్లో సోమవారం జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీలు, కులసంఘాల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరులకు నివాళులర్పించారు. తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేశారు.

– సాక్షి నెట్‌వర్క్



జిల్లా జనరల్ ఆసుపత్రిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంట్ గోపాల్‌సింగ్



నిర్మల్‌టౌన్: నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్



నర్సాపూర్ (జి) తహసీల్దార్ కార్యాలయంలో..



బాసర: బీజేపీ కార్యాలయంలో..



లోకేశ్వరంలో..



ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో..



కడెంలో..



భైంసా మండల పరిషత్ కార్యాలయంలో..



తానూరు ఎంపీడీవో కార్యాలయంలో..



కుంటాలలో..



లక్ష్మణచాందలో..



లోకేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో..



మామడ: కొరటికల్ గ్రామంలో..



ముధోల్‌లో..



దిలావర్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో



దస్తురాబాద్‌లో..



కుభీర్: ఎంపీపీ కార్యాలయంలో..



సారంగపూర్ పీహెచ్‌సీలో..



సోన్: పీహెచ్‌సీలో..

సమస్యలు పరిష్కరించాలి

ఖానాపూర్: రాష్ట్రప్రభుత్వం మండల పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షుడు పుప్పాల ఉపేందర్ మాట్లాడారు. పేరుకే నియోజకవర్గ కేంద్రమైన ఖానాపూర్‌లో కనీసం రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఖానాపూర్, కడెం మండలాల రైతుల సదర్మాట్ ప్రత్యేక కాలువ ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఖానాపూర్‌లో ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్, నియోజకవర్గ కోకన్వీనర్ రవీందర్ రెడ్డి, నాయకులు శ్రావణ్, రమేశ్, లింబాద్రి, పాలెపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

కాలువ తవ్వించి.. సమస్య తీర్చారు

తానూరు: భారీ వర్షాలకు కళ్యాణి గ్రామ సమీపంలోని గుట్టప్రాంతం నుంచి వీధుల్లోకి వరదనీరు చేరడంతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్, ఎంపీడీవోలకు ఇటీవల వినతిపత్రం అందజేశారు. సోమవారం తహసీల్దార్ లింగంమూర్తి, ఎంపీడీవో నసిరొద్దీన్ ఆ గ్రామానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గుట్ట ప్రాంతానికి చేరుకుని జేసీబీతో వర్షపు నీరు వాగులో వెళ్లేందుకు కాలువను తవ్వించి సమస్య పరిష్కరించారు. గత ఐదేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించిన అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



జేసీబీతో కాలువను తవ్విస్తున్న అధికారులు

నాణ్యమైన విత్తనాలతో రైతుకు మేలు

భైంసాటౌన్: నాణ్యమైన విత్తనాలతోనే రైతులకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే పి.రామారావుపటేల్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతిభవనం వద్ద సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ అనుబంధ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో ×నాణ్యమైన విత్తనం..రైతన్నకు నేస్తం®కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రూపొందించిన నాణ్యమైన విత్తనాలను ఎమ్మెల్యే చేతులమీదుగా పలువురు రైతులకు అందజేశారు. ఏడీఏ వీణ, పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు తదితరులు ఉన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ

నిర్మల్‌రూరల్: మండలంలోని చిట్యాల రైతువేదికలో సోమవారం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రైతులకు క్వాలిటీ సీడ్ ఎవరీ విలేజ్ పథకం కింద విత్తనాలు పంపిణీ చేశారు. వరి(10 కిలోలు), పెసర్లు (3 కిలోలు) తొగర్లు (3 కిలోలు) చొప్పున ఉండే కిట్లను రైతులకు అందజేశారు. ఏఎంసీ చైర్మన్ భీమ్‌రెడ్డి, ఆత్మచైర్మన్ రామ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డి, ఏడీఏ విద్యాసాగర్, ఏవో వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

ఖానాపూర్/కడెం:రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణ వయస్సు 65 ఏళ్లకు పెంచడంతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. ఖానాపూర్‌లోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ ఆవరణ, కడెంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ చిత్రపటాలకు సోమవారం క్షీరాభిషేకం చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణ, నాయకులు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు సతీశ్‌రెడ్డి, నర్మద పాల్గొన్నారు.



ఖానాపూర్: క్షీరాభిషేకం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మహాత్మా మన్నించు

ఆవిర్భావ వేడుకల సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండావిష్కరిస్తారు. ఆవిర్భావ, గణతంత్ర, పంద్రాగస్టు సందర్భంగా మున్సిపల్ అధికారులు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో గాంధీ విగ్రహం ముందు ఉన్న జాతీయ జెండాను ఎగురవేస్తారు. అయితే ఈసారి జెండా ఎగురవేయకపోవడంతో బోసిపోయి కనిపించింది. మున్సిపల్ అధికారులు తప్పిదంతో గాంధీపార్కు ఆవరణ కళావిహీనంగా కనిపించింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్



సంక్షిప్తంగా..

'ఐకేరెడ్డిని విమర్శించే హక్కు లేదు'

నిర్మల్‌టౌన్: మాజీమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని విమర్శించే హక్కు బీజేపీ నాయకులకు లేదని దిలావర్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ పి.వి రమణారెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో సోమవారం మాట్లాడారు. బీజేపీ నాయకులు మాజీ మంత్రి రిటైర్మెంట్ తీసుకోవాలని అనడం సరైనది కాదన్నారు. ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం కృషి చేసిన మాజీమంత్రిని వార్డు మెంబర్ కూడా గెలవని వాళ్లు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ, రాంచందర్, శ్రీకాంత్ యాదవ్, భాస్కర్, రవి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

హరిత మొక్కలు నరికివేస్తే చర్యలు

లక్ష్మణచాంద: హరితహారంలో నాటిన మొక్కలు నరికివేస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో రాధ హెచ్చరించారు. మండలంలోని చామన్‌పెల్లి నుంచి మండల కేంద్రానికి వచ్చే డబుల్ రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను నరికివేయగా సోమవారం ఎంపీడీవో రాధ పరిశీలించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్సై నారాయణరెడ్డి అక్కడికి వెళ్లి పరిశీలించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

కడెం: సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ కమాండెబుల్ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకున్న నచ్చన్‌ఎల్లాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతలను పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బొడ్డు గంగన్న సన్మానించారు. వందశాతం ఫలితాలు సాధించి, విద్యార్థులను ఉత్తమ మార్కుల సాధనకు కృషిచేసిన ప్రిన్సిపాల్‌కు అవార్డు రావడం గర్వకారణమన్నారు. ఆదివాసీ జిల్లా నాయకుడు మాధవ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్, కార్యదర్శి శాంత, కమలాకర్ తదితరులు ఉన్నారు.

పుస్తకాల పంపిణీ షురూ..

కడెం: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో సోమవారం ఆయా పాఠశాలలకు పుస్తకాల పంపిణీ చేసినట్లు ఎంఈవో షేక్ హుస్సేన్ తెలిపారు. పాఠశాలల ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలకు పుస్తకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈవో పేర్కొన్నారు. కడెం కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, బెల్లాల్ హెచ్‌ఎం రాజేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

జనుము విత్తనాల పంపిణీ..

కుంటాల: వానాకాలం సాగు కోసం రైతులకు అవసరమయ్యే జనుము విత్తనాలను సోమవారం పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు పంపిణీ చేశారు. ఏవో విక్రమ్, సీఈవో నాగభూషణం, ఏఈవో హర్షిత, డైరెక్టర్ ప్రణయ్‌రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రిలేదీక్షకు మాజీ ఎమ్మెల్యే మద్దతు



దీక్షలో కూర్చున్న మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి

భైంసాటౌన్: ముధోల్ మండలం రాళ్లబోరిగాంలో బుద్ధ విగ్రహం పునఃప్రతిష్ఠించాలనే డిమాండ్‌తో విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భైంసా పట్టణంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈమేరకు సోమవారంతో ఎనిమిదో రోజుకు చేరుకోగా, మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి వారికి సంఘీభావంగా దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా విగ్రహ పరిరక్షణ కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహం ఏర్పాటుచేయాలని, బుద్ధవిహార్ నిర్మాణ కోసం ప్రభుత్వమే నిధులు మంజూరు చేయాలని, ఇతర డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. కమిటీ అధ్యక్షుడు దేవిదాస్ హస్తే, సభ్యులు ఉన్నారు.

ఫుడ్ స్టాళ్లు ప్రారంభం



పిండివంటలను కొనుగోలు చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

నిర్మల్‌టౌన్: మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వగృహ ఫుడ్ స్టాళ్లను మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. స్టాళ్లలోని పిండి వంటలను, ఇంటికి సంబంధించిన వస్తువులను కొనుగోలు చేశారు. మెప్మా పీడీ సుభాష్, ఆర్వో అనూప్‌కుమార్, డీఈ హరిభువన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిదాస్, నాయకులు అడప పోశెట్టి, నరేందర్ ఉన్నారు.

ఘనంగా భీమన్న జాతర

సోన్:సాకేరలో భీమన్న జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర గోదావరి జలాలతో భీమన్న దేవుని గజాలను శుద్ధిచేసి ఆలయంలో ప్రతిష్ఠించారు. భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివాసీ నాయక్‌పోడ్‌లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



గాయపడ్డ రవి

సారంగపూర్:మండలంలోని జామ్ సమీపంలో బస్టాండ్ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన పాలాస రవి గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కౌట్ల (బి) నుంచి వరిధాన్యం లోడ్‌తో నిర్మల్ వైపు వెళ్తున్న లారీలో డీజిల్ అయిపోవడంతో డ్రైవర్ లారీని రోడ్డుపైనే నిలిపివేశాడు. కనీసం పార్కింగ్ లైట్లు కూడా వేయలేదు. ఆగిఉన్న లారీని గమనించని రవి తన బైక్‌పై ఇంటికి వెళ్తున్న క్రమంలో వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈప్రమాదంలో రవి తలకు తీవ్రగాయాలు కాగా వాహనం ముందుబాగం నుజ్జునుజ్జయింది. గమనించిన స్థానికులు వెంటనే లారీ వద్దకు పరుగులు పెట్టడంతో డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. గాయపడ్డ రవిని స్థానికులు 108లో నిర్మల్ ఏరియాస్పత్రికి తరలించారు.